శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అర్జీదారులు సంతృప్తి చెందేలా పిజిఆర్ఎస్‌లో సేవలు

- జిల్లా కలెక్టర్ శుక్ల

- ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై తగు చర్యలు

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- పరిష్కార వేదికకు 351 అర్జీలు

నెల్లూరు కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాలను ఇచ్చారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. నిర్దేశిత గడువులోపల సమస్యను పరిష్కరించాలని అంతేకాకుండా వివరాలను అర్జీదారులకు తెలియ పరచాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, తెలుగు గంగ ప్రత్యేక అధికారి మహేశ్వర్ రెడ్డి, ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్, డిఆర్‌డిఏ పిడి నాగరాజు కుమారి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వేరు వేరు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి వసతి భోజన వసతి, ప్రథమ చికిత్స కేంద్రాన్నీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

పరిష్కార వేదికకు 351 అర్జీలు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పరిష్కార వేదికలో మొత్తం 351 అర్జీలు రాగా దాంట్లో రెవెన్యూ 151, పోలీస్ ,శాఖ 31, మున్సిపల్ శాఖ 20, సర్వే 19, పంచాయతీ రాజ్ 20 తదితరులు మరిన్ని ఉన్నాయి

ప్రతిష్టాత్మకంగా కార్పోరేషన్‌లో పిజిఆర్ఎస్

నెల్లూరు కార్పోరేషన్, మే 25 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ స్వర్ణగ్రామ వార్డు సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందు పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందుకొన్న ఫిరాయదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న జనగణన 2027 కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి ఇంటికి విచ్చేసి జనగణన అధికారికి తమ కుటుంబానికి, గృహానికి సంబందించిన పూర్తి వివరాలను అందజేయాలని అదనపు కమిషనర్ సిటి సెన్సస్ ఆఫీసర్ సూచించారు. ఈనెల 1నుండి 30వరకు జరుగుతున్న గృహ గణన, జనగణన కార్యక్రమ నిర్వహణ కోసం ఇంటికి విచ్చేసే అధికారులకు గృహానికి సంబంధించిన పూరిత వివరాలను అందజేసేందుకు అనుమతించి పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ఈ సమయంలో డోర్‌లాక్ ఉన్న ప్రజలు సంబందిత సచివాలయానికి వెళ్ళిపూర్తి వివరాలను అందజేసిన అనంతరం అధికారులు మీ ఇంటి వదదకు వచ్చి సర్వే పూర్తి చేస్తారని తెలిపారు. జనగణన సర్వే కోసం వివరాలు అందించి ఈ సర్వేలో పాల్గొనాలని అదనపు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో టిడ్కో హౌసింగ్ 18, టౌన్ ప్లానింగ్ 13, రెవెన్యూ 2, ఇంజనీరింగ్ 7, అప్కాస్ 3, పబ్లిక్‌హెల్త్ 1, మొత్తం 44 వినతులు అదనపు కమిషనర్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతుజానీ, ఈఈలు శేషగిరిరావు, అనీల్‌కుమార్, సిటి ప్లానర్ రఘునాథ్‌రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్ అసిస్టెంట్ డైరెక్టర్ అర్టికల్చర్ నరసింహారావు, టిపిఆర్ఓ వాసుబాబు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడికి 5 లక్షలు చెక్కు అందజేత

బుచ్చి మే 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తు విధి నిర్వహణలో మరణించినటువంటి గద్దె సుబ్రమణ్యం వారి కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కారణంగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అలాగే బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ పాల్గొని ఆర్థిక సహాయం కింద వారికి 5 లక్షల రూపాయాల చెక్కును నెల్లూరులోని విపిఆర్ కార్యాలయంలో వారి కుటుంబసభ్యులు భార్య మంగమ్మ కుమారుడు సూర్యకి ఆర్థిక పరిహారంగా అందించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం మున్సిపల్ కమీషనర్ ఇనమల చినబాబు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడు నెలల్లో నుడా లేవుట్ రూపురేఖలు మారుస్తా....

నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

కావలి, మే 25 ప్రభాతవార్త : కావలి సమీపన ఉన్న జమ్మలపాలెం నుడా లేవుట్ నందు అన్ని వసతులు పూర్తి చేసి రూపురేఖలను మారుస్తానని నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. జమ్మలపాలెం నుడా లేవుట్‌ను సోమవారం నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరిశీలించి స్వయంగా జేసిబితో పనులను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నుడా లేవుట్‌లోని పనులు శరవేగంగా జరుగుతున్నాయని గత పది రోజులుకు ఇప్పటికి ఎంత పని జరిగిందని తెలియజేశారు. త్వరలో మిగిలిన పనులను కూడా పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి అక్రమ లేవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాను అసమర్థుడిని కాదని తన సత్తా అందరికి తెలిసుఅన్నారు. ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలు నష్టపోతారని ఆలోచనలతో అలోచిస్తున్నామని తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకుంటారని ఆగడం జరిగిందని కానీ వారి నుంచి ఎటువంటి స్పందన లేదని కావున తమ పని తాము చేసుకోవాల్సిసి వస్తుందన్నారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాలు అక్రమించుకున్న కాలువలను తిరిగి ప్రభుత్వానికి అప్పచెప్పడం జరుగుతుందన్నారు. ఎంతటివారు అడ్డువచ్చిన ఆగే ప్రసక్తే లేదన్నారు. పట్టణంలో ఎక్కడైనా అక్రమ లేవుట్లు వేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు నుడాకి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ సభ్యులు చవల రామక్రిష్ణ రమేష్‌రెడ్డి, మరియు నుడా సిబ్బంది పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా జంతు సంక్షేమ చట్టాలను కఠినంగా అమలు చేయాలి

- అక్రమ వధ, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- లైసెన్స్ ఉన్న వధశాలల్లోనే వధలు నిర్వహించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

నెల్లూరు కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో జంతు సంక్షేమ చట్టాలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణ, పశువుల రక్షణకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, డిఆర్వో విజయకుమార్‌ల తో కలిసి పశుసంవర్ధక, పోలీస్, మున్సిపల్, రవాణా శాఖ అధికారులతో నేరుగా అలగే ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో చట్టపరమైన నిబంధనలకు లోబడి నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. లైసెన్స్ కలిగిన వధశాలల్లో మాత్రమే పశువులను వధించాలని, పశువైద్యుల ధృవీకరణ పొందిన పశువులను మాత్రమే వధించేందుకు అనుమతించాలని తెలిపారు. వధశాలల్లో పరిశుభ్రత తప్పక పాటించాలన్నారు. జంతు సంక్షేమ చట్టాలు 1960, స్థానిక మున్సిపల్ చట్టాలు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పశువులను అక్రమంగా రవాణా చేయరాదని, అక్రమ వధ లేదా జంతువుల పట్ల క్రూరత్వం గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా లైసెన్స్ లేన వధశాలల్లో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పశువైద్య ధృవీకరణ లేని పశువులను వధించడం, ఒంటెలు, గోవులు, మూడు సంవత్సరాల లోపు దూడలను వధించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. పశువులకు బాధ కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ సమన్వయంతో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ శాఖలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ వధ, అక్రమ రవాణా జంతువుల పట్ల క్రూరత్వం జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని అందరూ ఆర్డీవోలు, మున్సిపల్ అధికారులు, ఎంపిడీవోలు తమ తమ పరిధిలో సమావేశాలు ఏర్పాటు చేసి జంతు వద చట్టంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ జిల్లాలో బక్రీద్ పండుగ సందర్భంగా బయటి ప్రాంతాల నుండి జిల్లాలోకి, అలాగే జిల్లా నుండి బయయి ప్రాంతాలకు అక్రమ రవాణాను నిరోధించేందుకు నెల్లూరు రూరల్ పరిధిలో వి.శాస్త్రం టోల్ ప్లాజా, బుచ్చి టోల్ ప్లాజా, కావలి పరిధిలో ముసునూరు టోల్ ప్లాజా, తిమ్మారెడ్డిపల్లి అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ (వి.కె. పాడు), ఎల్‌వీఆర్ జంక్షన్ (ఎస్.ఆర్. పురం), ఆత్మకూరు పరిధిలో జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ (మర్రిపాడు), పంగిలి అటవీ చెక్‌పోస్ట్ (రాపూరు), గూడూరు పరిధిలో భూదానం టోల్ ప్లాజా (చిల్లకూరు) వద్ద ప్రత్యేక నిఘాకై ఎనిమిది చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రత్యేక తనిఖీ బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు వీడియోగ్రఫీ చేయాలన్నారు. అలాగే నెల్లూరు టౌన్ లో చిన్న బజార్ (8), నవాబ్ పేట (7), సంతపేట (4), దర్గామిట్ట (3), వేదాయపాలెం (5), బాలజీనగర్ (5) మొత్తం 32 పోలీస్ పికెట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వధ నిషేధం ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధం, చట్టరీత్యా నేరం అనే పోస్టర్‌ను కలెక్టర్, ఎస్పీ విడుదల చేసారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రమేష్ నాయక్, జడ్పి సీఈఓ శ్రీధర్ రెడ్డి, జంతువుల పట్ల క్రూరత్వం నిరోధక చట్టం నోడల్ అధికారి యశోద, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ

- బలిజ భవన్ చర్చిలకు భారీ విరాళం

- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మంత్రి నారాయణ

- మంత్రి క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేసిన కుమార్తె శరణి

- ప్రజా రుణం తీర్చుకోవడమే నాన్న లక్ష్యం

- పొంగూరు శరణి

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-వైద్యం మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ. హామీ ఇచ్చిన రోజుల వ్యవధిలోనే 14వ డివిజన్ లోని బలిజ భవన్‌కి 25లక్షలు, 50వ డివిజన్ బుజ్జమ్మ రేవులోని జేమ్స్ ఆఫ్ జీసెస్ చర్చికి 2 లక్షలు సొంత నిధి నుంచి కేటాయించారు. అందుకు సంబంధించిన చెక్కులను మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కుమార్తె శరణి బలిజ భవన్ కమిటీ సభ్యులు, చర్చి పాస్టర్లకు సోమవారం అందజేశారు. అనంతరం శరణి మీడియాతో మాట్లాడారు. సిటీ నియోజకవర్గం ప్రజలు తన తండ్రిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, నగర అభివృద్దే ధ్యేయంగా ప్రజా రుణం తీర్చుకునేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తూ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. నెల్లూరు సిటీ ప్రజలకు ఎల్లప్పుడూ తమ కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఇచ్చి మాట ప్రకారం నాన్న ఆదేశాలతో నారాయణ విద్యాసంస్థలతరుపున బలిజ భవన్‌కు 25 లక్షలు, జేమ్స్ ఆఫ్ జీసెస్ చర్చి అభివృద్ధికి 2 లక్షల విరాళాల చెక్కులను అందజేసినట్టు తెలిపారు. గతంలో కూడా కాపు భవన్‌కు 2 కోట్లు, బలిజ భవన్‌కు 30 లక్షలు, బీసీ భవన్‌కు 1 కోటి, కోటమిట్ట షాదీ మంజిల్‌కి 1 కోటి, 54వ డివిజన్‌లో షాదీ మంజిల్‌కు 50 లక్షలు ఆర్థిక సహాయం అందించామని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు తమ కుటుంబ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అందరూ సంతోషంగా ఉండాలన్నదే తమ అభిమతమని శరణీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ భవన్ కమిటీ సభ్యులు డీవీఎస్ గిరి, పసుపులేటి రామ్మూర్తి, గుణుకుల మల్లయ్య, రావి హనుమంతరావు, లక్ష్మణరావు, జేమ్స్ ఆఫ్ జీసెస్ చర్చి పాస్టర్ జెరోమ్, 50వ డివిజన్ ప్రెసిడెంట్ సిద్దయ్య, ఇతర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కి స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించినఅప్నాపన్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి లోకేష్ దేశ రాజధాని ఢిల్లీకిచేరుకున్నారు. ఢిల్లీకి విచ్చేసిన మంత్రి లోకేష్ కి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధానమంత్రితో మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఆత్మీయ జ్ఞాపకాలను ప్రతిబింబించేలా అప్నాపన్ పుస్తకాన్ని రచించారు. ఈ ప్రతిష్ఠాత్మక పుస్తకావిష్కరణ కార్యక్రమం మంగళవారం న్యూఢిల్లీ పూసాలోని సి.సుబ్రమణ్యం హాల్ (NASC కాంప్లెక్స్)లో వైభవంగా జరగనుంది. పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు. మంత్రి లోకేష్ తో పాటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నారు..

ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో

పారిశ్రామిక హబ్‌గా నెల్లూరు జిల్లా

కోవూరు, మే25 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున ఏర్పాటు అవుతున్న భారీ పరిశ్రమలకు అనుసంధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుని మంజూరు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులతో పారిశ్రామిక హబ్‌గా నెల్లూరు జిల్లా మారనుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం ఉదయం అమరావతి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించగా.. కోవూరు మండలం పడుగుపాడులో ఏర్పాటు కానున్న ఎంఎస్ఎంఈ పార్కు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేయడం ద్వారా పారిశ్రామిక రంగానికి నూతన దిశను అందించారన్నారు. రాష్ట్రంలో ప్రారంభం అయిన ఈ ఎంఎస్ఎంఈ పార్కుల్లో నెల్లూరు జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత లభించిందన్నారు. జిల్లాలో పడుగుపాడు, ఉలవపాళ్ల, దుత్తలూరు, కడివేడు వంటి నాలుగు ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 9 నియోజకవర్గాల్లో 7 పూర్తిస్థాయిలో వెంకటగిరి ప్రాంతంతో సహా పరిశ్రమల అభివృద్ధి కోసం భూముల కేటాయింపు పూర్తయిందన్నారు. గతంలో ఈ పార్కుల కోసం కేవలం మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఎంపిక చేసే వారన్నారు. అయితే ఈ సారి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి పరిశ్రమలు విజయవంతం కావడానికి అవసరమైన మార్కెట్ కనెక్టివిటీ, రోడ్డు, రైల్వే, రవాణా సౌకర్యాలు అనుసంధానం చేస్తూ రానున్న రోజుల్లో పెట్టుబడుల అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలు పెదనద పరిశ్రమల చుట్టూ అభివృద్ధి చెందితేనే వాటిని స్థిరమైన వ్యాపార అవకాశాలు భిస్తాయన్నారు. కోవూరు నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల చొరవతో పరిశ్రమలకు అనువైన భూములను గుర్తించామన్నారు. 1996లో ప్రారంభం అయిన ఇఫ్కో కిసాన్ సెజ్ కోర్టు కేసులు, ఇతర సమస్యలతో నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కృషితో సమస్యలు పరిష్కారమై ప్రాజెక్టు తిరగి వచ్చిందన్నారు. ఫిన్‌ల్యాండ్‌కు చెందిన ఇంటర్‌నేషనల్ ఫ్లైఓవర్ ప్రోగ్రెసెస్ వంటి అంతర్జాతీయ కంపెనీలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు రావడం జిల్లాకు గర్వకారణం అన్నారు. సీకే బిర్లా గ్రూపుకు చెందిన సంస్థలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఉలవపాళ్ల ప్రాంతంలో 25 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు కోసం భూమిని గుర్తిచామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో, దుత్తలూరు రక్షణ రంగ డ్రోన్లు, మిసైల్స్ తయారీ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో గూడూరు ప్రాంతం కూడా భవిష్యత్తులో ఫర్నిచర్ పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు పార్కు ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్‌కు ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, ఏపీఐఐసీ డైరెక్టర్ మాధవి, ఆర్డీవో అనూష, ఏఈఐఐసీ జడం శివకుమార్, విజయా డెయిరీ చైర్మన్ రావెళ్ల ప్రసాద్ చౌదరి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ అశోక్‌రెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణ, రమేష్ యాదవ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, జనసేన కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీపీ పార్వతి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, అశోక్ కుమార్, మధుసూదన్‌రావు తదితరులు ఉన్నారు.

ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యం : పొంగూరు షరిణి

కోటమిట్టలో అట్టహాసంగా నారాయణ నేత్రజ్యోతి,దంత సురక్ష వైద్య శిబిరం

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త -వైద్యం నగరంలోని 42వ డివిజన్ కోటమిట్ట మినీ ఫంక్షన్ హాల్ వెనుక ప్రాంతంలో నారాయణ నేత్ర జ్యోతి, దంత సురక్ష కార్యక్రమం అట్టహాసంగా జరుగుతుంది ..మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరిణి వైద్య శిబిరానికి వెళ్లి పరిశీలించారు.. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో అధునాతన సాంకేతికతతో రూపకల్పన చేసిన నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ ద్వారా ఇంటి వద్దకే అందుతున్న ఉచిత వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. వాహనంలోని అత్యాధునిక వైద్య పరికరాలను వీక్షించి, స్థానికులకు అందిస్తున్న చికిత్సల వివరాలను వైద్య బృందాన్ని అడిగి తెలుసుకున్న ఆమె, 42వ డివిజన్ అధ్యక్షుడు షేక్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో"నారాయణ నేత్రజ్యోతి, "నారాయణ దంత సురక్ష కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా జరుగుతున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైన కళ్ళు, పళ్ళ ఆరోగ్యాన్ని కాపాడాలనే ఆశయంతో తమ తండ్రి మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా ఇప్పటివరకు 7,417 మందికి ఉచిత కంటి ఓపీ, 4,300 మందికి ఉచిత అద్దాల పంపిణీ, 104 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 4:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల పరిశీలన జరుగుతుందని, అలాగే దంత సురక్ష ద్వారా 4,918 మందికి దంత ఓపీ, 670 మందికి పైగా దంత చికిత్సలు అందించి, తదుపరి పెద్ద వైద్యం కోసం మరో 4,526 మందిని నారాయణ హాస్పిటల్‌కు రిఫర్ చేశామని తెలిపారు. ప్రజల కష్టాలను గుర్తించి తమ నాన్నగారు ఇలా ఇంటి వద్దకే ఉచిత వైద్యం అందించడం తమ కుటుంబానికి ఎంతో సంతోషాన్ని ఇస్తోందని చెప్పూ, నెల్లూరు నగర ప్రజలందరూ ఎల్లప్పుడూ చల్లగా, ఆయురారోగ్యాలతో ఉండాలని పొంగూరు షరిణి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ లక్ష్మీ, సుధా, సుధీర్,రఫీ, AGM శేఖర్, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా ప్రెసిడెంట్ షేక్ ఖలీల్ అహ్మద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ అహ్మద్, పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి షేక్ కలేషా, డివిజన్ కోఆర్డినేటర్ షేక్ ఉమర్, నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు మరియు కోయూనిట్ ఇన్‌చార్జ్‌లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

పరిశ్రమల హబ్‌గా కోవూరు నియోజకవర్గం



కోవూరు, మే25 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగాలకు డోకా లేకుండా పెద్ద పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే కోవూరు నియోజకవర్గంలో 13 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఇది కోవూరు నియోజకవర్గ ప్రతిభకు గర్వకారణం అన్నారు. కేవలం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక దృష్టితో పడుగుపాడులో 14.5 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే కిసాన్ సెజ్‌లో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. గత సంవత్సరం నుంచే పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా ప్రత్యేక చొరవతో ఈ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు నాంది పడిందన్నారు. రానున్న రోజుల్లో కోవూరు నియోజకవర్గం పరిశ్రమల హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేకంగా చొరవ తీసుకుని కోవూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో భారీ పరిశ్రమలకు నిలయంగా కోవూరు నియోజకవర్గం ముందు వరుసలో ఉందన్నారు. తనను 55 వేల మెజార్టీతో గెలిపించిన కోవూరు ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఇది ప్రజలందరూ కోరే మంచి ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వయస్సులో కూడా రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగాలనే తపనతో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ రైతులకు, ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేను స్థానిక ప్రజాప్రతినిధులు, పుష్పగుచ్చం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సీడీపీవో శారద, ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈ మునిరాజా, ఎంపీపీ టి. పార్వతి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డిఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యులు నాగరాజు ,ఏకొల్లు పవన్‌కుమార్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, మల్లికార్జున్‌రెడ్డి,,ఆదాల శివారెడ్డి, యాకసిరి వెంకటరమణమ్మ, బాలరవి, వెంకట్, సుధాకర్, చేనేత నేతలు చింతల పూడి పెంచలయ్య,, కేవీ శేషయ్య, , సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు, పెద్ద సంఖ్యలో కూటమి నేతలు ఉన్నారు.,



నెల్లూరులో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

నెల్లూరు క్రైమ్, మే 25, ప్రభాతవార్త : నగరంలో రాత్రి వేళల్లో జరిగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా అరికటేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సి.హెచ్. సౌజన్య సూచనలతో నగర వ్యాప్తంగా నిఘాను తీవ్రతరం చేశారు. నగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఎస్సై, ప్రత్యేక సిబ్బందితో కూడిన బృందాన్ని నియమించారు.

ఈ బృందాలు రాత్రి సమయాల్లో కట్టుదిట్టమైన పెట్రోలింగ్, నిఘా నిర్వహించనున్నాయి. నగర ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసులు పలు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం, రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం వంటి చర్యలతో పాటు కారణం లేకుండా రాత్రి పూట రోడ్లపై తిరిగే అనుమానితులను గుర్తించి విచారించడం, వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంపై దృష్టి సారించారు. అందులో భాగంగా నగరంలోని లాడ్జీలు, గెస్ట్ హౌసులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రాత్రి వేళల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగర ప్రజలు పోలీసులకు సహకరించాలని, తమ ప్రాంతాల్లో ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 112 కు గాని, లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9392903413 నకు గాని, సమీప పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.
మరోసారి భావోద్వేగంతో తెలిపారు.

బక్రీద్ వేళ మత సామరస్యానికి పిలుపు

– గోరక్షణపై అవగాహన సమావేశం

కొడవలూరు, మే 25 ప్రభాతవార్త: త్వరలో ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, పరస్పర సోదరభావంతో నిర్వహించాలని మండల కేంద్రంలోని షాదీ మందిర్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు పిలుపునిచ్చారు.

తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, స్థానిక ఎస్సై కోటిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలతో చర్చించి, పండుగ సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పండుగలు ఆనందం, సహజీవనం, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని కోరారు. హిందూ సంస్కృతిలో గోమాతకు ఉన్న విశిష్ట స్థానాన్ని వివరించిన అధికారులు, ప్రకృతి సమతుల్యతలో ఆవు పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. మూగజీవాల పట్ల దయ, కరుణ చూపాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా అధికారుల ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ అహింసా భావంతో బక్రీద్ వేడుకలు నిర్వహించాలని అధికారులు స్పష్టం చేశారు. గోరక్షణ మన సంస్కృతి, గోసేవ-మన ధర్మం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సురేష్, ముస్లిం మత పెద్దలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజావేదికలో భూ సమస్యల వెల్లువ

విడవలూరు, మే 25 ప్రభాతవార్త: మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన అర్జీల్లో అధిక భాగం భూ సమస్యలకు సంబంధించినవేనని తెలిపారు.

సర్వే వివాదాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, భూ సరిహద్దు సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు వినతులు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని తహశీల్దార్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత, సూపర్నెంట్ వెంకట రమణమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, మండల వ్యవసాయ అధికారిణి సీహెచ్ శ్రీలక్ష్మి, ఏపీఎం వెంకమ్మ, హౌసింగ్ ఏఈ సాయి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ వద్ద కార్డన్ అండ్ సెర్చ్

కొడవలూరు, మే 25 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచనలతో, సీఐ దుర్గాప్రసాదరావు పర్యవేక్షణలో కొడవలూరు రైల్వే గేట్ వద్ద కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. కొడవలూరు సర్కిల్ పరిధిలోని కొడవలూరు, విడవలూరు ఎస్సైలు కోట రెడ్డి, పి. నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తని ఖీల్లో వాహనాల పత్రాలు లేని 19 మోటార్ సైకిళ్లను పోలీ సులు సీజ్ చేశారు.

ఈ సందర్భంగా వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

రసాయన రహిత ఆహారమే-ఆరోగ్యం

కొడవలూరు, మే 25 ప్రభాతవార్త: నేటి కాలంలో రసాయనాలతో నిండిన ఆహారం తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి నుంచి బయటపడాలంటే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే శరణ్యమని తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ను ఆమె ప్రారంభించారు.

రైతుల నుంచి నేరుగా సేకరించిన రసాయన రహిత పంట ఉత్పత్తులను ఈ స్టాల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు, కూరగాయలు పోషక విలువలతో కూడి ఉంటాయని, ఇవి శరీరానికి పూర్తిస్థాయిలో రోగనిరోధక శక్తిని ప్రసాదిస్తాయని వివరించారు. ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ప్రకృతి సిద్ధంగా పండిన ఆహార పదార్థాలను వినియోగించాలని ఆమె సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు, మే 25 ప్రభాతవార్త: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించబోమని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ

పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు. వచ్చిన ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని తహశీల్దార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు, సూపరింటెండెంట్ రాంప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఏఎస్ఓ గాయత్రి, ఆర్ఐ హైమావతి, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏపీఎం కృష్ణవేణి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వనాథరావుపేటలో ఎస్సై విచారణ

బిట్రగుంట, మే 25 ప్రభాతవార్త: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఇటీవల ఆ గ్రామానికి చెందిన డబ్బిడ్స్ శ్రీధర్ ఇంటి పైనపోలీస్ హారన్ వద్దని అందుకు ఇబ్రహీంపేటకు చెందిన ఒక సామాజిక వర్గం చెందిన వారు పోలీస్ సైరోన్ వద్దందుకు ఇంటి పైకి వచ్చి దాడి చేసినందుకు దాడి చేసిన దరిమిలా దీనిపైన సమగ్ర విచారణ చేసేందుకు బిట్రగుంట ఎస్ఐ రామకృష్ణ సోమవారం విచారణ చేపట్టారు. వాస్తవాలు తెలిసేందుకు సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు .

కార్పొరేషన్‌ను అడ్డగోలుగా విభజిస్తే ఊరుకోం కాకాణి

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-వైద్యం : వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి కార్పొరేటర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జిల్లాలో, నెల్లూరు కార్పొరేషన్ కు చెందిన డివిజన్లతో పాటు , పలు మున్సిపాలిటీల వార్డులను, ఇష్టారాజ్యంగా విభజిస్తే, చూస్తూ ఊరుకోము నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో డివిజన్ ల పునర్విభజన జరిగిన తీరుపై మండిపడ్డ కాకాణి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదే నెల్లూరు కార్పొరేషన్‌లో నారాయణ రాజ్యాంగం నడుస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారుతెలుగుదేశం పార్టీ నాయకులు కార్పొరేషన్ ఎన్నికల్లో గెలవలేక అస్తవ్యస్తంగా నెల్లూరు కార్పొరేషన్‌ను ముక్కలు చేశారూ అధికారులు తాము చేసిన తప్పులు తెలుసుకొని, సరిదిద్దుకోవాలని, లేని పక్షంలో ప్రజల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది నెల్లూరు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా సాగుతోంది.బ్రిటిష్ కాలం నాటి నుంచి ఎంతో బలమైన ఉనికిని చాటుకున్న స్థానిక సంస్థలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాల వల్లే ప్రాధాన్యతను కోల్పోయాయి 1995లో చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి, అంచలం చెలుగా స్థానిక సంస్థల అధికారాలను కుదించి, వాటిని నిర్వీర్యం చేయడం ప్రారంభించాడు నెల్లూరు కార్పొ రేషన్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయం టిడిపి కి పట్టుకుంది మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరులోనే, కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల విభజన (డిలిమిటేషన్) అత్యంత దారుణంగా, అస్తవ్యస్తంగా జరిగింది.గతంలో మేము 54 మంది కార్పొరేటర్లను గెలిపించుకుంటే ,ఒక్కరిని కూడా నారాయణ, గెలిపించుకోలేక అడ్రస్ లేకుండా పోయి, ఇప్పుడు మళ్లీ పార్టీ ఫిరాయింపులను ప్రోత్స హిస్తూ రాజకీయం చేస్తున్నాడు నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే నారాయణ, శ్రీధర్ రెడ్డి లు ఇద్దరూ చేతులు కలిపి అస్తవ్యస్త విభజనకు తెరలేపారు. 54 డివిజన్లను నిబంధనలకు విరుద్ధంగా 72 డివిజన్లుగా మార్చడంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నారాయణ లు, కుట్రలకు తెర లేపారు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే స్థానిక సంస్థలకు పూర్వవైభవం వచ్చింది సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి, అభివృద్ధి బాధ్యతలను స్థానిక సంస్థలకు అప్పగిస్తూనే, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయం లేదా పక్షపాతం జరగకుండా అర్హులందరికీ న్యాయం చేసిన ఘనత జగన్ దే నారాయణను ముంచే ప్రక్రియలో భాగంగానే, మొదటి కర్తవ్యంగా కార్పొరేషన్ డివిజన్ల విభజనను అస్తవ్యస్తంగా మార్చారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ప్రకారం వార్డు స్థాయి నుంచి మేయర్ స్థాయి వరకు సమాన జనాభాకు సమాన ప్రాతినిధ్యం ఉండాలి. కానీ నెల్లూరులో జనాభా ప్రాతిపదికను పూర్తిగా గాలికొదిలేశారు. ఒక చోట అత్యధిక జనాభాను ఉంచి, మరోచోట అత్యల్ప జనాభా తో డివిజన్లను పునరు ద్ధరించడం దారుణం కార్పొరేషన్ ల విభజన అంతా కేవలం ఎన్నికల్లో గెలవాలనే స్వార్థంతో కూడినదే తప్ప, ఇందులో ప్రజల అభివృద్ధి గానీ, వారి సంక్షేమం గానీ ఎంతమాత్రం లేదు పెన్నా నదికి అటువైపు కొంత, ఇటువైపు కొంత భాగాన్ని కలిపి ఒకే డివిజన్‌గా చేయడం వల్ల ప్రజలు తమ సమస్యలు చెప్పుకో వడానికి నది దాటి రావాలా? లేక జాతీయ రహదారి దాటి రావాలా? అర్థం కాని పరిస్థితి నెలకొంది ఒకే కాలనీని రెండు ముక్కలు చేయడం వల్ల ప్రజలు రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస అవసరాల కోసం ఏ కార్పొరేటర్‌ను సంప్రదించాలో తెలియక అయోమయం లో పడుతారూఅభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి ఆలోచించకుండా,రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో దొంగ దారిన ఎలాగైనా గెలవాలనే ఏకైక లక్ష్యం తోనే కార్పొరేషన్ లను అస్తవ్యస్తంగా విభజించారు ఇంట్లో నాలుగు ఓట్లు ఉంటే, రెండు ఓట్లు ఒక డివిజ న్‌లో, మరో రెండు ఓట్లు ఇంకో డివిజన్‌లో వేసేలా విభజించడం సిగ్గుచేటు నెల్లూరు కార్పొరేషన్‌లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో నారాయణ ఉన్నడు నెల్లూరు కార్పొరేషన్ ను ముక్కలు, చెక్కలు గా విభజిం చడం అన్యాయం నెల్లూరు కార్పొరేషన్‌లో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ ఏకపక్షంగా,అవగాహన లేకుండా జరిగింది,దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారు నెల్లూరు కార్పొరేషన్ లో మూడు డివిజన్ల చొప్పు న, 18 క్లస్టర్లుగా చేసి, ప్రతి క్లస్టర్ కు అదనంగా ఒక డివిజన్ చేస్తూ, అందులో ఏదైనా లోపాలుంటే సరిది ద్దాలే తప్ప ఇలాంటి చర్యలు సరికాదు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో, వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో నేరుగా తలపడే ధైర్యం లేకనే అధికార పక్షం దొంగదారులు వెతుకుతోంది ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకం పోయింది ,అందుకే ఇటువంటి దుష్ట సాంప్రదాయాలకు తెరలేపుతున్నారు నారాయణ, శ్రీధర్ రెడ్డిలకు నిజంగా గెలుపుపై నమ్మకం, చిత్తశుద్ధి ఉంటే ఈ అక్రమ విభజనలను పక్కనపెట్టి, ప్రజాస్వా మ్యబ ద్ధంగా ఎన్నికలకు రావాలి దీనివల్ల నెల్లూరు నగర ప్రజల్లో కార్పొరేషన్ ప్రతిష్ట భ్రష్టుపట్టిపోవడం ఖాయం అన్యా యమైన కార్పొరేషన్ విభజనపై మేము చూస్తూ ఊరుకునేది లేదు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నెల్లూరు నగర ఇన్చార్జ్ చంద్రశేఖర్ రెడ్డిరూరల్ ఇన్చార్జ్ విజయ్ కుమార్ రెడ్డికార్పొరేటర్లు,మాజీ కార్పొరేట ర్లు, నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అధికా రులు చేసిన తప్పులను వెంటనే సరిదిద్దుకోవాలి,భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రాజ్యాం గబద్ధంగా, చట్టప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం .

రికార్డు వర్కు పూర్తి చేయండి

కలిగిరి, మే25, ప్రభాతవార్త ; మండలంలోని అన్ని పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శిలు రికార్డు వర్కు పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాల్సి ఉంటుందని యంపిడిఓ ప్రత్యూష తెలిపారు. సోమవారం యంపిడిఓ కార్యాలయంలో మండల ంలోని అన్ని పంచాయితీల కార్యదర్శిలతో యంపిడిఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఇంటిపన్ను,నీటిపన్ను వసూలు చేయాలని,అదేవిదంగా సాలిడ్ షెడ్లు పనులు ఎప్పటికప్పుడు

పరిశీలించాలన్నారు. ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని సమస్య అధికంగా ఉంటే పైఅధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పంచాయితీల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇఒ పిఆర్డీ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఓదార్చిన మాజీ మంత్రి ప్రసన్న

కొడవలూరు, మే 25 ప్రభాతవార్త: కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నెలవాయి మాణిక్యం సోదరి నెలవాయిలతా మేరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఈమిటిశెట్టి పెంచిలయ్య మృతిపై విచారం వ్యక్తం చేస్తూ, ఆయన చిత్రపటానికి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుడు వీరి చలపతిరావుతో పాటు చిమాట శేషగిరి, అడపాల మోహన్ కృష్ణ, ఎండీ కరీముల్లా, గాలి సునీల్, జనార్దన్ రెడ్డి, అనిల్‌రెడ్డి, అనపల్లి భాస్కర్, రహంతుల్లా, సురేష్, మల్లికార్జున, షేక్ రఫీ, గోపీ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదలకు కొండంత అండ

నెల్లూరు రూరల్ మే 25, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్‌లో 581 మందికి రూ.5.15 కోట్ల సాయం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద కుటుంబాలకు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే 31 విడతలుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 581 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 15 లక్షల మేర ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసినట్లు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాల సమయంలో ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా మారుతోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రజల ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

డయల్ యువర్ ఎస్.ఈ. కార్యక్రమానికి 6 ఫిర్యాదులు నమోదు

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-వైద్యం వినియోగదారుల సమస్యలపై తక్షణ చర్యలకు ఆదేశాలుగ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన కార్యక్రమాలు విద్యుత్ భవన్, నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్.ఈ." కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్ల నుండి మొత్తం 6 ఫిర్యాదులు అందినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు. అందిన ఫిర్యాదులు ఫ్యూజ్‌బాక్స్ ఏర్పాటు, బిల్లింగ్‌సమస్యలు, లో వోల్టేజ్, నూతన సర్వీస్ సంబంధిత సివిల్ వివాదాలు తదితర అంశాలకు సంబంధించినవని తెలిపారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే పంపించి, పరిష్కారం అనంతరం ఫోటోలతో కూడిన నివేదిక

సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వినియోగ దారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్.ఈ." కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం విద్యుత్ రెవిన్యూ వసూళ్ల ఆశించిన స్థాయిలో లేవు. కావున ప్రతి అధికారి, సిబ్బంది రెవిన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి వినియోగదారులను సమయానికి బిల్లులు చెల్లించే విధంగా ప్రోత్సహించవలెను. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి సర్వీస్ వద్ద బకాయిల వివరాలను పరిశీలించి, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి బిల్లుల చెల్లింపుపై అవగాహన కల్పించాలి. రెవిన్యూ వసూళ్లు మెరుగుపడితేనే విద్యుత్ శాఖ మరింత సమర్థవంతంగా సేవలు అందించగలదు. ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, కొత్త కనెక్షన్లు, మరమ్మత్తులు వంటి పనులు వేగవంతంగా నిర్వహించడానికి రెవిన్యూ కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల ప్రతి అధికారి తమ పరిధిలో రోజువారీ వసూళ్లను సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి. అలాగే ప్రస్తుతం డిజిటల్ పేమెంట్స్ వినియోగం చాలా సులభంగా మరియు వేగంగా మారింది. వినియోగదారులు కేవలం స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, ఇంటి వద్ద నుండే విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చు. Google lo bill desk, APSPDCL app,Net తీంటి పద్ధతుల ద్వారా కొన్ని నిమిషాల్లోనే సురక్షితంగా బిల్లు చెల్లించే అవకాశం ఉంది. డిజిటల్ పేమెంట్స్ ద్వారా క్యాష్ తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు, క్యూలలో నిలబడాల్సిన ఇబ్బంది తగ్గుతుంది, వెంటనే రసీదు కూడా పొందవచ్చు. కాబట్టి ప్రతి అధికారి వినియోగదారులకు డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించి, మొబైల్ ద్వారా బిల్లు ఎలా చెల్లించాలో వివరించాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు డిజిటల్ పేమెంట్స్‌పై నమ్మకం మరియు అవగాహన పెంచే విధంగా ప్రచారం నిర్వహించాలి. సమయానికి బిల్లు చెల్లింపు – నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాకు మద్దతు" అనే భావనను ప్రతి వినియోగదారునికి చేరవేయాలి. ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకొని అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు స్వయంగా వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తున్నారని చెప్పారు. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించడం శాఖ యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. రెవిన్యూ వసూళ్లు తక్కువగా ఉన్నాయని ప్రతి ఒక్క అధికారి రెవిన్యూ వసూళ్లు పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు సుబ్రహ్మణ్యం ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు పారాక్వాట్ 60 రోజులు నిషేదం

కోవూరు, మే25 ప్రభాతవార్త : కలుపు నివారణకు ఉపయోగించే పారాక్వాట్ డైక్లోరైడ్ ఉత్పత్తి అమ్మకాల నిల్వల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం 60 రోజుల పాటు తాత్కాలిక నిషేదం విధించిందని కోవూరు వ్యవసాయ సహాయకులు జి. అనిత తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని పడుగుపాడు, ఇనమడుగు, కోవూరు పురుగుమందుల దుకాణాలను, గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలుపు నివారణకు ఉపయోగించే ఈ గడ్డిమందు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా తయారైందని ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా ఈ గడ్డిమందును గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో దీనిని వాడి మరణాల రేటు ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వెళ్లిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 60 రోజుల పాటు వీటి అమ్మకాలను తాత్కాలికంగా నిషేదించడం జరిగిందని, ఇందుకు పురుగుమందుల దుకాణాల యాజమానులు కూడా సహకరించాలన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కోవూరు, మే25 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ ప్రతి 3 నెలలకు ఒకసారి జరిగే మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్య దర్శులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

గ్రంథ పఠనంను దినచర్యగా అలవాటు చేసుకోవాలి

కోవూరు, మే25 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథాలయంలో గ్రంథ పఠనం చేయాలనేది దినచర్యగా అలవాటు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి తెలిపారు. కోవూరులోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై మరింత పట్టు సాధించేందుకు అవసరమైన మెళుకువలు వివరించారు. ఆయన మాట్లాడుతూ చిన్నా రులు గ్రంథాలయంలో ఉన్న మహనీయుల చరిత్రకారుల పుస్తకాలను పూర్తిగా ఆకళింపు చేసుకుంటే వారి మేదస్సు మరింత పదును పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

ప్రతి సోమవారం హోమియో శిబిరం ఏర్పాటు

కోవూరు, మే25 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు హోమియో వైద్యసేవలు అందుబాటులో తెచ్చేలా ఆయుష్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న హోమియో వైద్యశిబిరాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ హోమియో ద్వారా ఏయే రోగాలను నయం చేయవచ్చో ఎమ్మెల్యేకు వివరించారు. కరోనా తరువాత హోమియో వైద్యంపై ప్రజల్లో మరింత ఆదరణ కూడా పెరిగిందన్నారు. ప్రజలు కూడా ఈ హోమియో వైద్యసేవలను సద్వినియోగం చేసుకుంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, మే25 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం శివభక్త బృందం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థాన చైర్మన్ సురేష్, భక్త బృందం సభ్యులు సుకుమార్, నాగరాజు, మోహన్, తదితరులు ఉన్నారు.

బక్రీద్ పర్వదినం సందర్భంగా గోవధ నిషేదం

కావలి, మే 25 ప్రభాతవార్త : పవిత్ర బక్రీద్ పర్వదినం ఈ సందర్భంగా గోవధ నిషేదించినట్లు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావన్‌కుమార్ సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు బక్రీద్ పండగ ఈనెల 28న గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నందున ఆరోజు గోవధ నిషేదించడం జరిగిందని జరిగిందని తెలిపారు. ఎవరైనా గోవధ చేసినట్లయితే పశుసంరక్షణచట్టం 1977 సెక్షన్ 5 , 11ప్రకారం వారిపై క్రిమినల్ కేసు నమోదే చేసి 2నుంచి 5ఏళ్ళు కఠినశిక్షణ అమలు చేసి జరిమానా కూడా విధించడం జరుగుతుందని తెలిపారు.

రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌ను అడ్డుకున్న రైతులు

మనుబోలు మే 25 ప్రభాతవార్త: మండలంలోని కొండూరు సత్రం వద్ద నూనతంగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం వలన రైతులుతీవ్రంగా నష్టపోతారని రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ వద్ద సోమవారం వందలాదిమంది రైతులు అక్కడికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతు కండలేరు క్రిక్‌లో రొయ్యల సాగు ఆశాజనకంగా ఉందన్నారు. అయితే క్రిక్ కింద 2500 హెక్టార్లు సాగుభూమి ఉందని అది ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్మించడం వలన వచ్చే వ్యర్థాలు వాటర్ క్రిక్‌లో కలిసి విషపూరితమవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కృష్ణపట్నం వద్దా కండలేరు ముఖ ద్వారం చిన్నదైపోయి వరదనీరు పోయేందుకు ఇబ్బందిగా ఉందన్నారు. ఈ టైంలో ప్రాసెసింగ్ యూనిట్‌ను పెడితే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అంతే కాకుండా పంచాయితీ పర్మిషన్ లేకుండానే రొయ్యలు ప్రాసెసింగ్ యూనిట్‌ను పెడుతున్నారన్నారు. దీనివల్ల సన్న చిన్న కారు రైతులకు వరి పండదని అలాగే రొయ్యల దిగుబడి రాదన్నారు. రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌ను వెంటనే అధికారులు స్పందించి నిలిపివేయాలని రైతులు కోరారు.

కోటపనాయుడు పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

కావలి, మే 25 ప్రభాతవార్త : కావలి మండలం, సిరిపురం మాజీ సర్పంచ్ జక్కంపూడి రమేష్‌బాబు తండ్రి జక్కంపూడి చిన్న కోటపనాయుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం సిరిపురం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఆయన బౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాలులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. జక్కంపూడి చిన్న కోటపనాయుడు మృతి గ్రామానికి తీరనిలోటు అని గ్రామంలో అందరితో సత్సంబందాలు కలిగి మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాజీ మండల అధ్యక్షులు నాయుడు రాంప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సంగం-కొరిమెర్ల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం ఒకరు మృతి,ఒకరికి గాయాలు

సంగం మే 25 ప్రభాతవార్త : సంగం -కొరిమెర్ల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. కోరిమెర్ల మలుపు వద్ద కారు వేగంగా బైకును ఢీకొనడంతో ఈ సంఘటనలో ఒకరు అక్కడిక్కడ మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలు కాగా క్షతగాత్రుడ్ని వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేపలచెరువులో పడి బాలుడు మృతి

సంగం మే 25 ప్రభాతవార్త : సంగం మండలం దువ్వూరు గ్రామంలోని ఎస్‌టి కాలనీలో సంవత్సరం బాలుడు ప్రమాదవశాత్తు చేపల చెరువులో పడి మృతి చెందాడు. ఇంటి వద్ద ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడుమృతి చెందాడు. బాలుడు కనిపించ కపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన కు గురై గాలింపు చర్యలు చేపట్టారు. పక్కనే ఉన్న చేపల గుంటలో తేలిన బాలుడి మృతదేహం చూసి విలవిలలాడిపోయారు. ఈ సంఘటనతో ఎస్‌టి కాలీనలో విషాద చాయలు అలముకున్నాయి.

కావలి నందు ఆపరేషన్ క్వీన్‌స్వీప్ కార్యక్రమం

కావలి, మే 25 ప్రభాతవార్త : ఈనెల 22నుండి జూన్ 20వరకు 36రోజులు పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక 7వ వార్డు రాజీవ్‌నగర్ బందిలదొడ్డి, 15వ వార్డు రెడ్డిగుంట కాలనీ, 23వ వార్డు ఎస్‌బిఐగోడౌన్, 38వ వార్డు అన్నపుగుంట ప్రాంతాల నందు అపరేషన్ క్వీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డును అక్కడి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, ఎస్‌హెచ్‌జి గ్రూపు మహిళా సభ్యులు, వార్డు ప్రజలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కావలి, మే 25 ప్రభాతవార్త : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ పారిశుధ్య కార్మికులు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావన్‌కుమార్‌ని సోమవారం కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులకు ప్రతి సంవత్సరం యూనిఫామ్, కొబ్బరి నూనెలు, సబ్బులు, ఇంకా మరి కొన్ని వస్తువులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పుడు రెండు సంవత్సరాల నుండి కార్మికులకు వస్తువులు ఇవ్వలేదన్నారు. కమిషనర్‌ని చాలా సార్లు వస్తువులు ఇవ్వాలని అడుతున్నప్పటికి ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. కార్మికులు పట్టణ పరిశుభ్రతను ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి రోజూ పనులు చేస్తున్నారన్నారు. ఇలాంటి వారికి ఏళ్ళ తరబడి ఇవ్వాల్సిన వస్తువులు ఇవ్వకపోవడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. అడుగుతున్నప్పటికి ఇస్తామంటూనే ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. దినసరి కూలీలకు మూడు నెలలు జీతాలు ఇవ్వాల్సి ఉందన్నారు. తక్కువ జీతాలతో, ఎక్కువ పనులుచేస్తున్న కార్మికులకు కూడా చేస్తున్న కార్మికులకు కూడా ప్రతినెలజీతాలు ఇవ్వకపోవడం ఆశ్చర్యకరమన్నారు. కార్మికులు సమస్యలు సంవత్సరాల తరబడి పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా కార్మికులకు ఇవ్వాల్సిన వస్తువులను వెంటనే ఇవ్వాలన్నారు. డైలీ కార్మికుల జీతాలు ప్రతినెల ఇవ్వాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. లేనిచో త్వరలో దశల వారీగా ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జె.బాబు, కార్యదర్శి ఎల్.క్రాంతికుమార్, నాయకులు ఎం.పోలయ్య, ఓ.రమేష్, దేవరపల్లి సీనయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

వార్డుల విభజన సరిచేయాలి

ఆత్మకూరు,మే25,ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపాల్టీలో ఇటీవల ఐదు కొత్త వార్డులను పెంచే క్రమంలో చేపట్టిన వార్డుల విభజన అసత్వ్యస్తంగా జరిగిందని వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆరోపించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఆర్‌డిఒ దీనిపై సమగ్రంగా పరిశీలించి తక్షణమే సరిచేయాలని కోరుతూ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ బి.పావనికి పార్టీ మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చేసిన వార్డుల విభజన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించేలా ఉందన్నారు. ఒకే ప్రాంతంలో నివసించే ప్రజలను వేర్వేరు వార్డుల్లో చేర్చడమే కాక కొందరి ఓటర్లను దూరప్రాంత వార్డులకు మార్చడం వలన ప్రజలు తమ ఓట్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు సౌకరనయవంతంగా ఉండాల్సిన వార్డుల విభజన రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేసినట్లుగా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవు తున్నాయన్నారు. ముఖ్యంగా కాలనీలు,వ ఈధులు , కుటుంబాలను విభజించి వేర్వేరు వార్డుల్లో చేర్చడం వలన భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొనకుండా తొందరపాటుగా విభజన చేపట్టారని విమర్శించారు. ఇప్పటికే ఈఅంశంపై ప్రజల్లో అయోమయ పరిస్థితి నెలకొందని అధికారులు స్పందించి వార్డుల విభజనను పునఃసమీక్షించాలని కోరారు. స్థానిక పరిస్థితులు జనాభా, భౌగోళిక అనుసంధానం ఆధారంగా వార్డులను సక్రమంగా పునర్విభ జించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ విభాగ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, యువత నాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, టౌన్ బూత్‌కమిటీ కన్వీనర్లు బత్తిన నారాయణరెడ్డి తదఇతరులు పాల్గొన్నారు.

రాజకీయ ముసుగులో ప్రభుత్వ భూముల దోపిడి..!

నెల్లూరు రూరల్ మే 25, ప్రభాతవార్త : మల్లయ్యగుంటలో పేదల ఇళ్ల పట్టాలపై భారీ మోసం బహిర్గతం నెల్లూరు రూరల్లో ప్రభుత్వ భూముల అక్రమాలపై మరో సంచలన అంశం వెలుగులోకి వచ్చింది. పేదలకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను రాజకీయ నాయకులు, మధ్యవర్తులు కలిసి అక్రమంగా స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మల్లయ్యగుంట ప్రాంతంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీశాయి.స్థానికుల ఆరోపణల ప్రకారం, ఒకే ప్లాట్కు నలుగురికి వరకు పట్టాలు సృష్టించి అమ్మిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. పేదలకు అసలు విషయం తెలియకముందే వారి పేర్లతో ఉన్న స్థలాలు ఇతరులకు విక్రయించబడినట్లు తెలుస్తోంది. అధికారంలో ఎవరు ఉన్నా వారి అనుచరులు ప్రభుత్వ భూములను టార్గెట్ చేసి నకిలీ పట్టాలు సృష్టిస్తూ కోట్ల రూపాయల వ్యవహారాలు నడుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారం బయటపడటంతో పెద్ద సంఖ్యలో పట్టాదారులు మల్లయ్యగుంటకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఒకే స్థలంపై నలుగురు హక్కులు చేయడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికార పక్షం, ప్రతిపక్షానికి చెందిన నాయకులు కూడా అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.సమాచారం అందుకున్న వీఆర్వో, ఎమ్మార్వో అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పట్టాదారుల వద్ద ఉన్న పత్రాలను పరిశీలించిన అధికారులు పూర్తి స్థాయి విచారణ చేస్తామని హామీ ఇచ్చారు.స్థానికులు మాత్రం ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "పేదల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములను రాజకీయ నాయకులు దోచేస్తున్నారు ఒకే ప్లాట్ను పలువురికి అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల పై అవగాహన

గూడూరు రూరల్, మే 25, ప్రభాతవార్త : గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గ్రామంలోని గిరిజన కాలనీలో బడి పిలుస్తోంది ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా బేసిక్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్టు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం దూర ప్రాంతాలనుంచి పాఠశాలకు వస్తున్నటువంటి విద్యార్థులకు అందజేస్తున్న ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ వివరాలను ఇంటింటికీ తిరుగుతూ తెలియజేసారు. ఈ సందర్భంగా క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మధు, సిఆర్‌ఎంటి మోహన్ రాజు, నెలటూరు గిరిజన కాలనీ బేసిక్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులను, ఎంఈవో రవీంద్ర బాబు అభినందించారు.

ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణ పై తక్షణమే చర్యలు

– భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నెల్లూరు కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త : రాష్ట్రంలోని విద్యార్థుల హక్కుల పరిరక్షణ విద్య నాణ్యత మెరుగుదల ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు అనుమతి లేని ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని బుధవరపు బాలాజీ అధ్యక్షులు భారత చైతన్య యువజన పార్టీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అనేక ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయకుండా అధిక పీజులు వసూలు చేయడం, విద్యార్థుల హక్కులను నిర్లక్ష్యం చేయడం, ఉపాధ్యాయులను తగిన వేతనాలు సౌకర్యాలు లేకుండా పని చేయించడం వంటి సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని భారత చైతన్య యోజన పార్టీ తరఫున మనవి చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్య హక్కు చట్టంను కచ్చితంగా అమలు చేయాలి ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 ఉచిత విద్య ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు కేటాయించి ఆ సీట్ల వివరాలను బహిరంగ ప్రకటిం చాల న్నారు. ప్రతి ప్రైవేటు పాఠశాల ముందు తప్పనిసరిగా నోటీసు బోర్డు ఏర్పాటు చేసి వారు వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో టీచర్ స్టూడెంట్ రేషియోకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. అనుమతి లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరైన జీతాలు మరియు ఉద్యోగ భద్రత అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా ఉపాధ్యాయులను వేధిస్తున్న సంస్థలపై నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని బాలాజీ అన్నారు. పైన పేర్కొన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా వ్యవస్థలో పారదర్శకత నాణ్యత, సామాజిక న్యాయం నెలకొనేలా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని బిసి పార్టీ తరఫున మనం చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు బాలాజీ అన్నారు. రాష్ట్ర పిఏసి సభ్యులు డాక్టర్ గుంజీ నరసింహారావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సోమాగోపాల్, ఏల్పుల రామ్మోహన్ యాదవ్, నక్క దినేష్ యాదవ్, కొండ గుంట వెంకటేశ్వర్లు, జిల్లా యువత అధ్యక్షులు పామూరు హరినాథ్, జిల్లా యువత కోకన్వీనర్ కొణిదెల నాగేంద్ర, గూడూరు నియోజకవర్గ కోకన్వీనర్ మురారి మధునెల్లూరు రూరల్ మండలా అధ్యక్షులు గారా వెంకటరమణయ్య, జిల్లా కో కన్వీనర్ మేకల సంతోష్ యాదవ్, వంకాయల చరణ్, వల్లెపు వెంకటరత్నం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి

పొదలకూరు, మే 25, ప్రభాతవార్త : ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో దేగపూడి సిఆర్, దేగపూడి దళిత వాడ దేగపూడి రాజుపాలెం గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లి, తండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని విద్యా శాఖ అధికారులు కోరారు. అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులు వున్నారని, ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు, బూట్లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అందువల్ల ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ ఎంటి, ఎస్‌ఎంసి చైర్మన్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మర్రిపాడు,మే25,ప్రభాతవార్త: మర్రిపాడు మండలం డిసిపల్లి పలొగాకు బోర్డులో సోమవారం అన్ని క్లస్టర్‌లలోని పొగాకు రైతుల సమావేశం నిర్వహించారు. అనంతరం బోర్డు కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, చంద్ర నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు లక్కు ప్రసాద్, గాలి నరసపనాయుడులు మాట్లాడుతూ పొగాకు బోర్డు ప్రారంభమై దాదాపు ఒకటిన్నర నెల గడిచినా కొనుగోళ్ళు నెమ్మదిగా సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కిలో పొగాకు ధర 280రూపాయలతో ప్రారంభించి 360 రూపాయల వరకు పోయిందని, ఈ ఏడాది మార్కెట్ పరిస్థితులను కారణంగా చూపుతూ 250 రూపాయలతో కొనుగోళ్ళు ప్రారంభం చేసి 190కి తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ధరలు 250రూపాయలకు తగ్గించకుండా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. బోర్డు ప్రారంభమైన రోజు నుండి కేవలం 100నుంచి 150 బేళ్ళు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఈ విధంగా కొనసాగితే రైతుల పొగాకు అమ్మకాల ప్రక్రియ మరలా సంవతనరం పొగాకు వేలం వరకు సాగుతుందన్నారు. ఇప్పటికే సుమారు 25శాతం పొగాకు పంట దెబ్బతిం టోందన్నారు. ఫస్ట్‌గ్రేడ్‌లో ఉండాల్సిన పొగాకు నాణ్యత తగ్గి మూడు నాలుగు గ్రేడ్లకు పడిపోతుండడంతో ఒక్కో బేళ్ళపై 2వేల నుండి 3వేల వరకు నష్టం వస్తోందని రైతులు వాపోయారు. నెల్లూరుజిల్లా మాత్రమే కాకుండా ఒంగోలు, గుంటూరు, గోదావరి జిల్లాల రైతులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే నెల్లూరు జిల్లాలో ఒక్కో బ్యారన్‌కు 6లక్షలు, ఒంగోలు, గోదావరి జిల్లాల్లో 10లక్షల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసమస్యపై సమిష్టిగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టేందుకు రైతులు సమావేశమైనట్లు తెలిపారు.గతంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు రైతులకు నిధులు కేటాయించింది.రైతులను ఆదుకున్నదని అలాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా నిధులు కేటాయించాలని కోరుతూ త్వరలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కిలో పొగాకు 30రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 20రూపాయలు వంతున పరిహారంచెల్లిస్తే రైతులకు కొంత ఊరట భిస్తుందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఏడాదికూడా రైతులు తీవ్ర నష్టాను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పొగాకు పంట ద్వారా ప్రతి సంవత్సరంకేంద్ర ప్రభుత్వానికి 15వేల కోట్ల విదేశీ మారక ద్రవ్య రూపంలో పన్ను వస్తుందన్నారు. పొగాకు రైతు పండించే పొగాకు పంటకు గిట్టుబాటు ధరమాత్రం ఇవ్వడం లేదు. కానీ కంపెనీలు మాత్రం వారికి ఇష్టమొచ్చినట్లు సిగిరెట్లుకి రేట్లు పెంచారన్నారు. అన్ని కంపెనీలు కూడా వేలంలో పాల్గొనట్లేదని విమర్శించారు. ఒక క్లస్టర్ ఒకే రోజు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఉండాలిసన పొగాకు బోర్డు సూపర్నెంట్ కూడా కంపనీలకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపి ంచారు. క్లస్టర్ సభ్యులు గంగినేని రవీంద్రబాబు,వెంకటేశ్వర్లురెడ్డి,ఓబులురెడ్డి, శ్రీనాథ్, ఆరికట్ల పుల్లయ్య, గుర్రం నాగేశ్వరరావు, మాలేపాటి సుబ్బయ్య, మాదాల సుబ్బారావు,రాగయ్య, జనార్ధన్ , 300మంది రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదలకు కొండంత అండ

నెల్లూరు రూరల్ మే 25, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్‌లో 581 మందికి రూ.5.15 కోట్ల సాయం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద కుటుం బాలకు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులను ఆయన అందజేశారు. మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే 31 విడతలుగా ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 581 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 15 లక్షల మేర ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసినట్లు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్య చికిత్సలు,అత్యవసర అవసరాల సమయంలో ఈ సహాయం ఎంతో ఉపయు క్తంగా మారుతోందని అన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రజల ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలు కొనసా గిస్తామని తెలిపారు.

క్యాన్సర్ వైద్యశాలకు డ్యూటీ డాక్టర్స్ కావలెను

నెల్లూరు,మే 25, ప్రభాతవార్త : నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యశాలలో పని చేసేందుకు ఎంబీబీఎస్ అర్హత కలిగిన అభ్యర్థులు సంప్రదించాలని క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే హౌస్ కీపింగ్ స్టాఫ్‌ను కూడా అవసరమైన మేరకు నియమించడం జరుగుతుందని వారు కూడా నెల్లూరులోని పొదలకూరు రోడ్డులో ఉన్న క్యాన్సర్ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని తెలిపారు. వివరాలు 9392341314 సెల్ నంబర్ సంప్రదించాలని తెలియజేశారు.

మనవరాలిపై వృద్ధుడి లైంగిక దాడి

నెల్లూరు క్రైమ్, మే 25, ప్రభాతవార్త : ఓ వృద్ధుడు వరుసకు మనవరాలైన చిన్నారిపై లైంగికదాడికి యత్నించాడు. పోలీసుల సమాచారం మేరకు దర్గామిట్ట పోలీసుస్టేషన్ పరిధిలో ఓ వివాహిత నివాసం ఉంటున్నారు. ఆమెకు తొమ్మిదేళ్ల కుమార్తె ఉంది. వరుసకు తాతైన వెంకట రమణయ్య ఆదివారం రాత్రి బారాషాహీద్ దర్గా వద్ద భోజనాలు పెడుతారనీ, భోజన ప్యాకెట్లు తీసుకువద్దామని చిన్నారిని తన వెంట తీసుకెళ్లారు. స్వర్ణాల చెరువు వద్ద చిన్నారిపై లైంగికదాడికి యత్నించాడు.స్థానికులు వృద్ధునికి దేహశుద్ధి చేయడంతో పరారైయ్యారు. విషయం తెలుసుకున్న బాలిక తల్లి ఈమేరకు దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ కళ్యాణరాజుకు ఫిర్యాదు చేశారు. వృద్ధునిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

హసనాపురంలో విపిఆర్ నేత్ర కార్యక్రమం

అనుమసముద్రంపేట,మే25,ప్రభాతవార్త: ఏఎస్‌పేట మండలం హసనాపురంగ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల టిడిపి కన్వీనర్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అబ్బూరి రమేష్‌నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా నెల్లూరు జిల్లా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ఏఎస్‌పేట మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన ఇంటి ముందుకే వైద్యాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి కూడా దృష్టి లోపం లేకుండా నాణ్యమైన కంటిచూపును అందించాలని విపిఆర్ దంపతులు చేస్తున్న ఈ ప్రయత్నం వారి మంచి మనసులకు నిదర్శనమన్నారు. ఈ విపిఆర్ నేత్ర కార్యక్రమంలో కంటి పరిక్షలు అవసరమైన వారికి వెంటనే ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈకార్యక్రమంలో హసనాపురం, జువ్వలగుంటపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉలవపాళ్లలో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీయల్ పార్కుకు శంకుస్థాపన

– అధికారులు, పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి

దగదర్తి, మే25, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లా దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామం సమీపంలో 21 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్ఠాత్మక ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీయల్ పార్కుకు సోమవారంకావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ పార్కులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా, ఉలవపాళ్లలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులు, పార్టీ నాయకులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. స్థానిక యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్వగ్రామాల్లోనే ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కావలి నియోజకవర్గంలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, రామాయటపన్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్, వివిధ ఇండస్ట్రీయల్ ప్రాజెక్టు ప్రాంత రూపురేఖలను పూర్తిగా మార్చబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా ఎదగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉలవపాళ్ల ఎంఎస్ఎంఈ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫరా వంటి అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 75 శాతం వరకు సబ్సిడీతో పాటు భూమి కొనుగోలు ఖర్చుపై గరిష్టంగా రూ.25లక్షల వరకు రాయితీలు అందించనున్నట్లు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా తయారీ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సహా వివిధ రంగాలకు చెందిన సంస్థలు ఈ పార్కులో ఏర్పాటుకు ముందుకు రావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ కనెక్షన్లు, బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్ ఫీజులు తదితర అంశాల్లో ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు చెప్పారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు అయినా వ్యాపా రవేత్తగా ఎదిగితే ఆ కుటుంబంతో పాటు మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మహానాడును పండుగలా జరుపుదాం

కోట, మే 24 ప్రభాతవార్త : కోటలోని షాదీమంజిల్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడును పండుగలా జరుపుకుందామని కోట మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్, సిద్ధవరం సొసైటీ చైర్మన్ పాదర్తి కోటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు క్లస్టర్ 8 ఆధ్వర్యంలో బూత్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, క్లస్టర్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణం

కోట, మే 24 ప్రభాతవార్త : డ్వాక్రా మహిళలకు ఎంఎస్ఎంఇ యూనిట్లు ఏర్పాటుకు గాను గరిష్టంగా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణం ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఎపిఎం అనిల చెప్పారు. ఈ రుణం మొత్తాన్ని దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల కార్యక్రమం కింద ఎలాంటి పూచీకత్తు లేకుండా అందిస్తారని చెప్పారు. దరఖాస్తుకు ఐఎల్ఎ (వ్యక్తిగత ఎంటర్‌ప్రైజ్ లోన్ అప్లికేషన్) విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందని, దీన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డ్వాక్రా మహిళలు ఇప్పటికే నిర్వహిస్తున్న, కొత్తగా ప్రారంభించే యూనిట్ల కోసం రుణ సదుపాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తేనె, పుట్టగొడుగుల ఉత్పత్తి, నర్సరీలు, రక్షిత సాగు, చేపల ప్రాసెసింగ్, తదితర యూనిట్ల ఏర్పాటుకు ఈ పథకం కింద ప్రోత్సహిస్తారని చెప్పారు.

నక్కల వాగులో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోండి

నెల్లూరు కలెక్టరేట్, మే 25, ప్రభాతవార్త : ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఏఎస్ పేట మండలంలో నక్కల వాగులో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రభుత్వాలు మారినా నక్కల వాగులో గుంట నక్కల అక్రమ తవ్వకాలు మాత్రం ఆగలేదు. సహజ వనరులను కాపాడాలని, అవినీతిని నిర్మూలించాలని కూటమి పెద్దలు ఎంత చెప్పినా కొంతమంది స్వార్థపరులైన అధికారుల అండతో మట్టి అక్రమ తవ్వకాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. వీటిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి అని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మండిపడ్డారు.నక్కల వాగులో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అడ్డుకుని నిలిపివేసిన ఏ.ఎస్.పేట జనసేన మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషా, దాడి భాను కిరణ్, మండల ఉపాధ్యక్షుడు షేక్ రఫీ, ముత్యాల కోటయ్య, ఉప్పుగల్ల శ్రీనివాసులు తదితర జనసైనికులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమం ఆత్మకూరు జనసేన నాయకుడు చదలవాడ హరిష్ ఆధ్వర్యంలో జిల్లా పర్యవేక్షకులు అజయా కుమార్ వేములపాటి సూచనలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నక్కల వాగు సమీపంలో భారీ గుంతలు ఏర్పడటంతో భవిష్యత్తులో వరదలు వస్తే గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే నీటి కోసం వెళ్లే మూగజీవాలు గుంతల్లో పడి మునిగిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రభుత్వం రూ.20 నుంచి రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన కాలువలు, కల్వర్టులను ధ్వంసం చేయడం దారుణమని విమర్శించారు. అక్రమంగా తవ్వి తరలించిన సుమారు 1500 టిప్పర్ల మట్టివల్ల ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని, రహదారుల నుంచి నీరు వెళ్లే విధంగా కల్వర్టులను పునర్నిర్మించాలని, అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.గతంలో ఇసుక అక్రమ రవాణా అంశాన్ని మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పుడు, అన్ని పార్టీలు వదిలేసినా జనసేన నాయకులు మాత్రమే బలంగా పోరాటం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారని గుర్తు చేశారు. అప్పటి నుంచి ప్రజల పక్షాన నిలబడుతూ జనసేన నాయకులు ఉద్యమకారులుగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యులను ఉద్యమకారులుగా అభివర్ణించిన స్ఫూర్తితో ప్రజాసేవ, సమాజసేవ, ప్రజా సంక్షేమం కోసం పార్టీ నాయకులు నిరంతరం పోరాటం చేస్తున్నారని చెప్పారు. నక్కల వాగు సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ ప్రభుత్వ రెవెన్యూకి భారీ నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. సహజ వనరులను దోచుకుంటున్న అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించినట్లు తెలిపారు.ఈ విషయాన్ని ఇప్పటికే మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జనసేన నాయకులు వెల్లడించారు.

పొగాకు కొనుగోలు వేగతవంతం చేసి రైతులను ఆదుకోవాలి



ఆత్మకూరు,మే25,ప్రభాతవార్త: పొగాకు కొనుగోళ్ళు వేగవంతం చేయడం ద్వారా పొగాకు రైతులనురాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కిలో పొగాకు గరిష్ట ధర 280రూపాయలు ఇవ్వగా రైతులకు గిట్టుబాటు కాలేదని ఈసంవత్సరం గతంకంటే దారుణంగా కిలో పొగాకు గరిష్టంగా 250రూపాయలకు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయడం ద్వారా ఐటిసి కి పోటీ పడి పొగాకు కొనుగోలు చేయడం ద్వారా జగనన్న 5సంవత్సరాల కాలంలో పొగాకు రైతులు అత్యధిక లాభాలతో,సుఖ సంతోషాలతో ఉన్నారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చంద్ర బాబుకి రైతులు అంటే ఎప్పుడూ చిన్నచూపని అందుకే ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయకపోవడం వలన ఐటిసి కంపెనీకి ఎదురు లేదని భావించి ఐటిసి ప్రతినిధులు పొగాకును అడ్డగోలు రేట్లు పెట్టి కొను గోలు చేయడం ద్వారా పొగాకు రైతులు కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు కొనుగోలు నత్తనడక సాగుతుందని తద్వారా పొగాకు నాణ్యత క్షీణించి రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని అలా జరగకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కలుగచేసుకొని పొగాకు కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రభావాల వలన పెట్టుబడులు పెరిగి ఇబ్బంది పడుతున్న పొగాకు రైతులకి కిలో ధర గరిష్టంగా 350రూపాయలకు కొనుగోలు చేసి పొగాకు రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో పొగాకు రైతులతో కలిసి ఆందోళన చేసేందుకు వెనుకాడ బోమని విక్రమ్‌రెడ్డి తెలిపారు.

గ్రీవెన్స్‌డే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, మే25 ప్రభాతవార్త : తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కా రంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరైతే గ్రీవెన్స్‌డేకు వచ్చే అర్జీదారులకు సకాలంలో వారి సమస్య పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రీవెన్స్‌డేకు వస్తే తమ సమస్య పరిష్కారం అవుతుందనే భరోసా అర్జీదారుల్లో నమ్మకం పెంచాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 10 అర్జీలను స్వీకరించారు. తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సీడీపీవో శారద, ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈ మునిరాజా, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, వివిధ శాఖల ఏఈలు చంద్రశేఖర్, ఎంపీపీ టి. పార్వతి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాలరవి, వెంకట్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

సిద్దార్థా కళాశాలను పరిశీలించిన ఆర్ఐఓ

బుచ్చి మే 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని సిద్దార్థ జూనియర్ కళాశాలను ప్రాంతీయ పర్యవేక్ష ణాధికారి టి వరప్రసాద్‌రావు పరిశీలించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా కళా శాలను పరిశీలించారు. కళాశాల వసతులు, కళాశాల నిర్వహణ ల్యాబ్‌ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ విద్యాసాగర్‌ని కళాశాల గురించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐఓ కళాశాల వారికి పలు సూచనలు అందజేశారు.

సచివాలయం తనిఖీ చేసిన ఆర్‌డిఓ

దుత్తలూరు మే 25 ప్రభాతవార్త దుత్తలూరు మండలంలోని దుత్తలూరు-1 ,దుత్తలూరు-2 సచివాలయాలను సోమవారం కావలి ఆర్‌డిఓ డి ఎలిషా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు,రిజిష్టర్లు పరిశీలించారు. దుత్తలూరు -1 సచివాలయం పరిధిలో పనిచేసే పంచాయితీ కార్యదర్శి ,మహిళా పోలీస్ విధులకు గౌరు హాజరుఅయినట్లు గుర్తించి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబందిత అధికారులనుఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్దవంతంగా అందించేలా కృషి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవన్నారు.

సంగం ఎస్ఐగా బోజ్యా నాయక్

సంగం మే 25 ప్రభాతవార్త సంగం ఎస్ఐగా బోజ్యానాయక్ సోమవారం బాద్యతులు స్వీకరించారు.గతంలో సంగం ఎస్ఐగా ఉన్న రాజేష్ బదలీ కావడంతో ఆయన స్దానంలో కె.బోజ్యానాయక్ బాధ్యతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో లా అండ్ ఆర్డర్‌పైన ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయనకోరారు.

ఏపిజిఈఏ బుచ్చిరెడ్డిపాళెం తాలూకా యూనిట్ ఎన్నికల ఏకగ్రీవం

బుచ్చి మే 25 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఏపిజిఏ తాలూకా కార్యవర్గ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల అధి కారిగా బి.కిరణ్‌కుమార్ ,సహాయ ఎన్నికల అధికారిగా వి ఫణింద్రబాబు వ్యవహారించిన ఈ ఎన్నికలలో బుచ్చిరెడ్డిపాళెం తాలూకా అధ్యక్షులుగా ఎస్.వి సుబ్బారెడ్డి,కార్యదర్శిగా కె శ్రీనివాసులు ఎన్నికయ్యారు. బుచ్చిరెడ్డిపాళెం తాలూకా యూనిట్ ఉద్యోగులు తాలూకా ఉత్సహంగా పాల్గోని ఈఎన్నికలలో సహాధ్యక్షులుగా డాక్టర్ ఎస్‌డి అహ్మద్‌బాబు, కార్యనిర్వహక కార్యదర్శిగా ఎన్ శ్రీనివాసులు,కోశాధికారిగా ఏ విజయ్ పవన్‌కుమార్‌లు ఎన్నిక కాగా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు డాక్టర్ ఏ జైపాల్,డి శ్రీనివాసులు, ఆర్ విజయమ్మ, షేక్ మమోల,ఎం సుబాషిణి ఎం.శ్రీలత, కె మాదవి ఉపాధ్యాక్షులుగా ఏ మునిశివకృష్ణ, జి.గణేష్‌రెడ్డి, ఎం వెంకట జగదీష్, బి.రవి, ఎం శ్రీలత, సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికైయ్యారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు బి సుధాకర్‌రెడ్డి అభినందించారు.

ఎమ్మెస్ ఎంఇ పార్కుల ఏర్పాటుతో ఉపాధీ



దుత్తలూరు మే 25 ప్రభాతవార్త ఎంఎస్‌ఎంఈల ఏర్పాటుతో యువతకు స్దానికంగా ఉపాధీ అవకాశాలు లభిస్తాయని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. సోమవారం దుత్తలూరులో 11.50 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎమ్మెస్ ,ఎంఈ పార్కుకు ఆయన అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో వలసలు ఎక్కుగా ఉన్నాయని వలసలను నివారించి స్దానికంగా ఉపాధీ అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సూక్ష్య,చిన్న మద్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఎమ్మెస్ ఎంఇ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి వివిధ రకాల రాయితీలు వర్తిస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దుత్తలూరులో రోడ్డు కనెక్టవిటీ బాగుంది. కాబట్టి అనేక పరిశ్రమలు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, కావలి ఆర్‌డిఓ ఎలిషా,జడ్‌పిటిసి లెక్కల లక్ష్మీకాంతమ్మ, ఎంపిటిసి సభ్యులు కాలి చప్పడి వెంకటేశ్వర్లు, తహసిల్దారు యన మలనాగరాజు,మాజీ జడ్‌పిటిసి చైర్మన్‌చెంచలబాబుయాదవ్,పలువురు అధికారులు నాయకులు పాల్గోన్నారు.

విజయవంతంగా డబుల్ బ్యాంకింగ్ ఆపరేషన్ నిర్వహించిన అదానీ కృష్ణపట్నం పోర్ట్



ముత్తుకూరు, మే 25, ప్రభాతవార్త అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ యొక్క అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఎంటి స్పికాతో పాటు ఎంటి ఏయు లిబ్రాతో కూడిన ప్రత్యేక డబుల్ బ్యాంకింగ్ ఆపరేషన్ సోమ వారం విజయవంతంగా నిర్వహించింది. డబుల్ బ్యాంకింగ్ అనేది ఒక ప్రత్యేకమైన సముద్ర కార్యకలాపం, దీనిలో ఏకకాలంలో కార్గో కార్యకలాపాలను అనుమతించడానికి ఒక నౌకను మరొకదానితో పాటు ఉంచుతారు. దీనికి ఖచ్చితమైన ప్రణాళిక, అంకితమైన మౌలిక సదుపాయాలు నైపుణ్యం కలిగిన మానవశక్తి అవసరం. భారతదేశంలో పరిమిత సంఖ్యలో ఉన్న ఓడరేవులు మాత్రమే సురక్షితమైన డబుల్ బ్యాంకింగ్‌ను నిర్వహించడానికి సాంకేతిక సామర్థ్యం కార్యాచరణ సంసిద్ధతను కలిగి ఉన్నాయి. ఈ సామర్థ్యం కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుతుంది, రద్దీని తగ్గిస్తుంది అలాగె పర్యావరణ లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది, ఎకెపిఎల్ బల్క్ లిక్విడ్ కార్గో కార్యకలాపాలకు అధిక సామర్థ్యం గల నౌకాశ్రయంగా ఉంచుతుంది అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సురక్షితమైన సమర్థవంతమైన డబుల్ బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్ధారించడానికి శిక్షణ సిబ్బందితో పాటు ప్రత్యేక మౌలిక సదుపాయాలు పరికరాలను కలిగియున్నది. ఎంటి స్పికాతో పాటు ఎంటి ఎయు లిబ్రా యొక్క విజయవంతమైన డబుల్ బ్యాంకింగ్ అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యొక్క అధునాతన సముద్ర సామర్థ్యాలను, మౌలిక సదుపాయాలు మానవశక్తిలో దాని వ్యూహాత్మక పెట్టుబడులను నొక్కి చెబుతుంది. డబుల్ బ్యాంకింగ్ బెర్త్ వినియోగాన్ని పెంచుతుందని, నౌక టర్న్ రౌండ్ సమయాన్ని తగ్గిస్తుందని, వేగంగా డిశ్చార్జ్ మరియు నిష్క్రమణకు వీలు కల్పిస్తుందని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓ జగదీష్ పటేల్ తెలిపారు. షార్టర్ పోర్ట్ స్టేస్ తగ్గిన ఇంధన వినియోగం, సహాయక ఇంజిన్ల నుండి తక్కువ ఉద్గారాలకు అనువదిస్తుంది, ఇదిఆదాని కృష్ణపట్నం పోర్ట్ యొక్క పర్యావరణ పనితీరుకు నిదర్శనం.

బీసీ కాలనీలో ఐదు రోజులుగా తాగునీటి సమస్య

వింజమూరు, మే 25, ప్రభాతవార్త వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో బీసీ హాస్టల్ వెనుకవైపు ఉన్న నివాసాలకు గత నాలుగైదు రోజులుగా మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో పశువులకు జీవాలకు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను స్థానికులు ద్వారా తెలుసుకున్న మీడియా ప్రతినిధులు సమస్యను వెంటనే అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై స్పందించిన ఎంపీడీవో కే.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు కాలనీ సందర్శించి తాగునీటి సమస్య తీవ్రతను అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావులు కాలనీ వాసుల నీటి కష్టాలు తీర్చేందుకు నేడు మంగళవారం రోజే కొత్త బోరు వేస్తామని హామీ ఇచ్చారు. బోరు పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా తాగునీటిని సరఫరా చేస్తామని వారు తెలిపారు. అధికారుల తక్షణ స్పందన పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

నెల్లూరు నగర కార్పోరేషన్ వార్డుల పునర్విభజన పున:పరిశీలించి

అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలని : సిపిఎం డిమాండ్

నెల్లూరు కార్పోరేషన్, మే 25 ప్రభాతవార్త : సిపిఎం పార్టీ నెల్లూరు రూరల్ కమిటీ అధ్వర్యంలో వార్డులో పునర్విభజన సక్రమంగా చేపట్టాలని డిమాడ్ చేస్తూ గ్రీవెన్స్‌డేలో అడిషనల్ కమిషనర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పోరేషన్ వార్డుల పునర్విభజన రూల్స్‌కి విరుద్ధంగా ప్రకటించిన వార్డుల పునర్విభజన ప్రతిపాదనలను పరిశీలించి రూల్ నెంబర్ 8 ప్రకారం మున్సిపల్ కార్పోరేషన్ జనరల్ బాడి జరిపి, అభిప్రాయాలు, సూచనలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పోరేషన్ వార్డుల్లో పునర్విభజన ప్రతిపాదనలు రూరల్ నెంబర్ 4 ప్రకారం అందరికి అర్థమయ్యే రీతిలో బౌగోళిక స్వరూపం, ప్రాంతాలు, డోర్ నెంబర్స్, ల్యాండ్ మార్కుల ఆధారంగా వార్డుల సరిహద్దులు చూపించగలిగే అవకాశాలు ఉన్నా వాటిని పాటించకపోగా బౌగోళిక సారూప్యత ఉన్న అనేక ప్రాంతాలను విభజించి వివిధ వార్డులలో చేర్చినందున సాధారణ ప్రజలు గందరగోళంలో ఉన్నారు. అందు ఫలితంగా ఎక్కువ సంఖ్యలో అభ్యంతరాలు కూడా తెలిపి ఉన్నారని వివరించారు. కావున వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.పెంచల నరసయ్య, నాగేశ్వర్‌రెడ్డి, సుదీర్, వీర్ల శ్రీనివాసులు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలం జీతాలు చెల్లించాలి

నెల్లూరు కార్పోరేషన్, మే 25 ప్రభాతవార్త : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలం జీతాలు చెల్లించాలని, 60ఏళ్ళు నిండిన కార్మికులకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని విద్యుత్ వాహనాల పేరుతో చెత్త తరలించే వాహనాలను వర్క్ అవుట్‌సోర్సింగ్ పేరుతో ప్రైవేటు కాంట్రాక్టర్లకి అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్‌చేస్తూ అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.పెంచల నరసయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 14రోజులు సమ్మెకాలం జీతాలు చెల్లించాలని జిఓ జారీ చేసి నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఇవ్వకపోవడం భాదాకరమన్నారు. రిటైర్‌మెంటు అయిన వారికి ఒక్క రుపాయి కూడా పరిహారం ఇవ్వకుండా ఇళ్ళకు పంపడం దుర్మార్గం అన్నారు. మున్సిపల్ కార్మికులకు చెల్లించే జీతాలు కూడా ప్రతినెలలో దాదాపు 30, 40మందికి టెక్నికల్ సహస్యతో సక్రమంగా జీతాలు అందడం లేదన్నారు. కావున సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్రమ్మ,సునీల్, అశోక్, దేశ మూర్తి సుజాతమ్మ, మనోజ్, రమాదేవి పాల్గొన్నారు.

అనుమతులు లేని భవన నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేయాలి : కమిషనర్ ఆదేశం

నెల్లూరు కార్పోరేషన్, మే 25 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ నగర పర్యటనలో భాగంగా సోమవారం స్థానిక బృందావనం ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా జరుగుతున్న నూతన భవనానికి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టిన యజమానులకు నోటీసులు జారీ చేయమని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదే విధంగా నిర్మాణ సామాగ్రి రోడ్డును అక్రమించి రాకపోకలకు అంతరాయం కలగచేస్తున్నందున నిర్మాణదారులతో రోడ్డును క్లీయర్ చేయించారు. పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా ఎలాంటి నిరామణాలు చేపట్టరాదని కమిషనర్ హెచ్చరించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబందిత వార్డు ప్లానింగ్ కార్యదర్శికి షోకాజ్ జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

యువతకు ఉపాధి - పరిశ్రమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కడివేడు రెవిన్యూ ఎంఎస్‌ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన: ఎమ్మెల్యే

చిల్లకూరు, మే 25, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కీలక అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే పాశంసునీల్ కుమార్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా చిల్లకూరు మండలంలోని కడివేడు రెవెన్యూ పరిధిలో పత్రగుంట సమీపంలో ఉన్న సమీపంలో 44 ఎకరాల 30 సెంట్లు విస్తీర్ణంలో రాష్ట్రంలో మూడో విడత ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక ఎంఎస్‌ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌కు సోమవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ పార్కులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా, కడివిడి రెవిన్‌లోని జాతీయ రహదారి పక్కనే పత్రగుంట గ్రామ సమీపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ అధికారులు, పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. స్థానిక యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్వగ్రామాల్లోనే ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గూడూరు నియోజకవర్గంలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, వివిధ ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు ప్రాంత రూపురేఖలను పూర్తిగా మార్చబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా ఎదగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఎస్‌ఎంఈ పార్క్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫరా వంటి అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 75 శాతం వరకు సబ్సిడీతో పాటు భూమి కొనుగోలు ఖర్చుపై గరిష్టంగా రూ. 25 లక్షల వరకు రాయితీలు అందించనున్నట్లు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్నతరహా తయారీ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సహా వివిధ రంగాలకు చెందిన సంస్థలు ఈ పార్క్‌లో ఏర్పాటుకు ముందుకు రావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ కనెక్షన్లు, బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్ ఫీజులు తదితర అంశాల్లో ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు చెప్పారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు అయినా వ్యాపారవేత్తగా ఎదిగితే ఆ కుటుంబంతో పాటు మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తానంకి నానాజీ, తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఎంపీడీవో గోపి, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, నాయకులు కోడూరు సత్యనారాయణ రెడ్డి, చిట్టేటి నారాయణ, చేవూరు నాగరాజు, పిజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురనేని రామచంద్రరావు, చకర యశ్వంత్, ఏదనపర్తి భాస్కర్ రెడ్డి, పచ్చ వెంకటేశ్వర్ నాయుడు, చిట్టేటి కీరవాణి, మేకల కుమార్, కోట సతీష్, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

- గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు

గూడూరు, మే 25, ప్రభాతవార్త గూడూరు మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి కాబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు.సోమవారం గూడూరు పట్టణం లోని ఎంపిడిఓ కార్యాలయ మీటింగ్ హాలులో మండలంలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాలే నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతి టీచరు కృషి చేయాలన్నారు. అవసరమైతే సచివాలయల్లో ఉన్నటువంటి వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళ సంరక్షణ కార్యదర్శుల సహాయం తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంఈవో 2 కాంచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కందుకూరు నియోజకవర్గ పరిశీలకులుగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

గూడూరు రూరల్, మే 25, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గ పరిశీలకులుగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి నియమితులైయ్యారు. అనంతరం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి మహానాడు సన్నాహక కార్యక్రమాలు గురించి మట్టం శ్రావణి రెడ్డి వివరాలు తెలుసుకున్నారు. తన పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్‌కి, రాష్ట్రపార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కి,మా శాసనసభ్యులు డా.పాశంసునీల్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

గంజాం రాఘవేంద్రకు దర్శి నియోజకవర్గ పరిశీలకులుగా కీలక బాధ్యతలు

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-వైద్యం ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులుగా గంజాం రాఘవేంద్రని నియమించారు. ప్రస్తుతం ఆయన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శిగా గుంటూరు తూర్పునియో జకవర్గ పరిశీలకులుగా ఉన్నారు. గత 2024 ఎన్ని కలలో తెలుగుదేశంపార్టీ ఓడిపోయిన నియోజకవర్గాలలో దర్శి నియోజకవర్గం కూడాఉంది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 20 సంవత్సరాల తర్వాత గెలిచిన టీడీపీ గెలుపులో పరిశీలకునిగా 2024ఎన్నికలలో రాఘవేంద్రకీలక భాగస్వామిగావ్యవహారించారు. ఈసంద ర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన టీడీపీ అధినాయకత్వానికి, పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

థైరాయిడ్ వ్యాధులపై నిర్లక్ష్యం ప్రమాదకరం

- మెడికవర్ వైద్యులు డాక్టర్ పి.విజయ్ కుమార్

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-వైద్యం ప్రస్తుతం మహిళల్లోనే కాకుండా పురుషుల్లో కూడా థైరాయిడ్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని, చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు సూచించారు. జీవనశైలి మార్పులు, ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, వారసత్వ కారణాలు, ఐయోడిన్ లోపం వంటి అంశాలు థైరాయిడ్ సమస్యలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. వైద్యుల వివరాల ప్రకారం థైరాయిడ్ గ్రంధి శరీరంలో మెటబాలిజం, హార్మోన్ల సమతులత్య, గుండె వేగం, శరీర ఉష్ణోగ్రత, బరువు నియంత్రణ వంటి అనేక కీలక పనులను నిర్వహిస్తుంది. ఈ గ్రంథిలో మార్పులు వస్తే హైపోథైరాయి డిజం లేదా హైపర్ థైరాయిడిజం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు.

హైపోథైరాయిడిజం లక్షణాలు: తీవ్ర అలసట, బరువు పెరగడం, మలబద్ధకం, జుట్టురాలడం, చర్మం పొడిబారడం, మెడ వద్ద వాపు, మానసిక నిరుత్సాహం, మహిళల్లో మానసిక సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. కొంత మందిలో గుండె వేగం తగ్గడం, శరీరంలో నీరు నిల్వ కావడం వంటి సమస్యలు కూడా ఉంటాయని పేర్కొన్నారు.

హైపర్ థైరాయిడిజం లక్షణాలు: అధిక చెమటలు, ఆకలి ఎక్కువగా ఉండటం, బరువు తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు వణకడం, నిద్రలేమి, ఆందోళన వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. థైరాయిడ్ సమస్యలను నిర్ధారించేందుకు టీ3, టీ 4, టీఎస్‌హెచ్ పరీక్షలతో పాటు టీపీఓ యాంటీబాడీ టెస్ట్, థైరాయిడ్ స్కానింగ్, అల్ట్రాసౌండ్ వంటి పరీక్షలు అవసరమవుతాయని వైద్యులు తెలిపారు. మెడలో గడ్డలు కనిపించినప్పుడు ఎఫ్ఎన్ఏసీ పరక్ష ద్వారా అవి సాధారణ గడ్డలా లేదా క్యాన్సర్‌కు సంబంధించినవా అన్నది నిర్ధారించవచ్చన్నారు. ఇటీవల మెడికల్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన ఓ మహిళకు థైరాయిడ్ గ్రంథిలో గడ్డలు గుర్తించగా, వైద్యులు ఆధునిక పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడాలని, ఐయోడిన్ ఉన్న ఆహారం తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలని, తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన సమయంలో గుర్తిస్తే థైరాయిడ్ సమస్యలను పూర్తిగా నియంత్రించవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్లో భోజన సేవలకు సొడెక్సోతో ఒప్పందం

నెల్లూరు, మే 25, ప్రభాతవార్త సొడెక్సో ద్వారా భారతదేశంలో మెడికల్ కాలేజీ హాస్పిటల్లో తొలి సారిగా ప్రభుత్వ పథకాల పేషెంట్లకు ఉచిత పరిశుభ్రమైన పోషకాహార భోజనం. ఫుడ్ ఈజ్ ది బెస్ట్ మెడిసిన్ భావనతో నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్, నెల్లూరు వినూత్న ముందడుగు. పేషెంట్లు, విద్యార్థులు, సిబ్బందికి ప్రపంచ స్థాయి హైజెనిక్ అండ్ న్యూట్రిషనల్ ఫుడ్ సర్వీసులు అందించేందుకు ప్రపంచ ప్రఖ్యాత ఫుడ్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సంస్థతో నారాయణ హాస్పిటల్.

ఒప్పందం: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ వైద్య విద్యాసంస్థల డైరెక్టర్ పి.ఇందర విచ్చేసి ప్రారంభించారు. అనంతరం నారాయణ మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో అందించే భోజన సేవలు ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా మరింత మెరుగుపడనున్నా యని, ముఖ్యంగా పేషెంట్ల ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక డైట్ భోజనాలు, విద్యార్థులకు, సిబ్బందికి రుచికరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందించబడుతుందని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్‌రావులపల్లి మాట్లాడుతూ సొడెక్సో సంస్థ ప్రపంచ వ్యాప్తంగా హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, హెల్త్‌కేర్ సంస్థలకు ఫుడ్ సర్వీసులు అందిస్తూ విశేష అనుభవం కలిగిఉందని, పరిశుభ్రత, ఫుడ్ సేఫ్టీ, పోషకాహారం, నాణ్యత విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ సేవలు అందించడం ఈ సంస్థ ప్రత్యేకత అన్నారు. భారతదేశంలోని మహా నగరాలలో కేవలం కొన్ని వర్గాల పేషెంట్లకే అందుతున్న ఈ నాణ్యమైన భోజన సేవలను నారాయణ హాస్పిటల్‌లోని ఆరోగ్యశ్రీ పేషెంట్లతో సహా అందరికి అందించాలనే మంచి ఉద్దేశంతో యాజమాన్యం ఈ ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. పేషెంట్లు త్వరగా కోలుకునేందుకు మందులు, వైద్య సేవలతో పాటు సమతుల్య ఆహారం కీలకమన్నారు. అనంతరం సొడెక్సో సౌత్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మురళీధర్ అచ్చళ్ల మాట్లాడుతూ సొడెక్సో సంస్థ ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తుందని, ఇందువలన పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం పోషకాహార నిపుణుల పర్యవేక్షణలో పేషెంట్లు త్వరగా కోలుకునేందుకు సహాయకరమైన ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను పాటిస్తుందని హైజీన్ , ఇన్ఫెక్షన్ కంట్రోల్‌కు అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. అలాగే నారాయణ వైద్య విద్యాసంస్థ ఈ అవకాశం తమకు ఇచ్చినందుకు యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ డైటీషియన్ మాగంటి నవద్మజమదన్ మాట్లాడుతూ డయాబెటిక్, కిడ్నీ గుండె జబ్బులతో బాధపడేవారికి వివిధ రకాలుగా ఆహారం అందించాల్సి ఉంటుందని, ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన సంస్థ పర్యవేక్షణలో రోగులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య విద్యాసంస్థల కోఆర్డినేటర్ డాక్టర్ బిజురవీంద్రన్, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, సిబ్బంది హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది, హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

- నూతన ఆధార్ కార్డుల పంపిణీ



కోవూరు, మే25 ప్రభాతవార్త సరైన గుర్తింపు ఆధారాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్న గిరిజన కుటుంబాలకు కోవూరు శాసనసభ్య రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అండగా నిలి చారు .ఇందుకూరుపేట మండలం ముదివర్తి గ్రామంలోని పలు గిరిజన కుటుంబాలకు ఎటువంటి ఆధారాలే లేకపోవడంతో వారికి ఆధార్ కార్డులు లభించక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సంబంధిత ఐటీడీఏ, తహసీల్దార్లతో మాట్లాడి ఎటువంటి ఆధారాలు లేని సదరు గిరిజనులకు ప్రత్యేకంగా డోమిసైల్ సర్టిఫికేట్లు మంజూరు చేయించాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు వేగంగా స్పందించి, గ్రామంలో ఆధార్ లేని పది మంది గిరిజనులకు నూతనంగా ఆధార్ కార్డులు మంజూరు చేయించారు. నూతనంగా మంజూరైన ఈ ఆధార్ కార్డులను సోమవారం నెల్లూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. తమకు ఆధార్ కార్డులు మంజూరు చేయించి, సంక్షేమ పథకాల లబ్ది పొందే అవకాశం కల్పించినందుకు గాను ముదివర్తి గ్రామ గిరిజన కుటుంబాలు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞలు తెలియజేశాయి. ఇందుకూరుపేట ఎంపీడీవో నాగేంద్ర, స్థానిక కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం



నెల్లూరు క్రైమ్, మే 25, ప్రభాతవార్త: ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 178 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలని, బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది, తన భార్య ఈ నెల 11వ తేదీ ఇంటినుంచి వెళ్ళిపోయినట్టు ఆమె ఆచూకీ తెలియనట్టు దాని విషయమై నెల్లూరు రూరల్ పిఎస్‌లో కేసు నమోదైనట్టు, దానికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకొని తన భార్య ఆచూకీ కనుగోనమని పిర్యాది కోరారు. రాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది,తన కుమారునికి సిహెచ్.సాత్విక్ రెడ్డి, హైదరాబాద్‌లో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 2,50,000లు తీసుకొని ఏడాది నుంచి ఇబ్బంది పెడుతునట్టు, అడిగితే బెదిరిస్తునట్టు, సదరు విషయమై విచారించి న్యాయం చేయమని పిర్యాది కోరారు. కొండాపురం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది తనకు వివాహం జరిగి నెలరోజులు కాకమునుపే అత్త ఇంటివారు,భర్త వేదింపులకు గురిచేస్తునట్టు విచారించి న్యాయం చేయమని కోరారు. అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సత్యనారాయణ, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.